

# గూటిపక్షి

సుమన్

"మరో రెండు నిమిషాలలో నీ మంత్రికి 'షా' చెప్పకపోతే నాపేరు శాస్త్రికాదురా" అన్నాడు శాస్త్రిగారు గర్వంగా.

ఆయన వంక ఓరగా, బాధగా చూశాడు విశ్వనాథంగారు. ఆ చూపులలో అసూయ, కోపం చోటు చేసుకున్నాయి.

ఆ చూపుల్ని గమనించకుండానే శాస్త్రిగారు 'షా' చెప్పేశారు. విశ్వనాథంగారు విశ్వముఖం వేశాడు. తరువాత ఆయనకు ఆడాలనిపించలేదు. "మనసు బాగా లేదురా., రేపు వేద్దాంలే" అని లేచాడు.

శాస్త్రిగారు మరింత గర్వంగా నవ్వి "ఒరేయ్! రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతనుంచి ఆడుతున్నాము. ఎప్పుడైనా గెల్చావుట్రా? అసలు ఈ శాస్త్రి అంటే ఎవడనుకున్నావు-నీలాంటి విశ్వనాథం గాళ్ళను ఒక్క దెబ్బలో ఓడించి పేస్తాడు."

"అదికాదురా, మనసులో ఉత్సాహంలేక."

"ఓడిన ప్రతిసారి నీ స్టేట్‌మెంట్ యిదేగా. అసలు నీకు గెలవటం చేతకాదు, గెలవలేవు."

శాస్త్రిగారు వెళ్ళిపోయిన తర్వాత విశ్వనాథం గారు పడక కుర్చీలో వాలాడు.

నిజమే! చాల సంవత్సరాలనుంచి శాస్త్రితో తను ఆడుతున్నాడు. ఇంతవరకు వాడిని గెలవలేదు.

తను ఆటలోనే కాదు, జీవితంలోనూ అంతే. హైస్కూలు చదువులో వుండగా ప్రతిసారి బోలెడు మార్కులు వచ్చాయి. అన్నిట్లోనూ, అందరికంటె తనకే ఎక్కువ. ఆ మార్కుల్నిచూసి కాలేజీకి అపైన యూనివర్శిటీకి వెళ్ళి కనీసంగా ఓ పి.హెచ్.డి. అయినా పుచ్చుకొని ఫారిన్ వెళ్ళాలని మెట్లు వేశాడు. ఆ మెట్లన్నీ చితికిపోయి ఎలిమెంటరీ స్కూల్లో అక్షరాలు నేర్పే ఉపాధ్యాయుడయ్యాడు. అది తన జీవితంలో మొదటి ఓటమి.

రెండో ఓటమి పెళ్ళిదగ్గర జరిగింది. తను టీచర్‌గావున్న క్రొత్తరోజులవి. శరీరంలో యవ్వనం, ఉత్సాహం వుండటం వలన చాలా హాయిగా గడిపేవాడు. ప్రతి విషయాన్ని ఫ్రీగా ఆలోచించేవాడు. అటువంటప్పుడే సరస్వతిని ప్రేమించాడు. సరస్వతి రెండొందల ఎకరాల అగ్రహారం వున్నాయన ఏకైక సంతానం. ఆమెను ప్రేమించటంలో తనకు ఎంతో పవిత్రత ఉండేది. సరస్వతిని చూశ గానే తెల్లని పువ్వుల్ని చూసినట్లు వుండేది. ఆమె నడుస్తూ వుంటే పవిత్రమైన ఓ ఆలోచన తన గుండెలలో కదులుతూ వుండేది ఆమె మాట్లాడుతూ వుంటే పవిత్రాలయంలో గంటలు మ్రోగినట్లుగా వుండేది. సరస్వతిని గురించి తను అనేక కలలు కనేవాడు. తనూ - సరస్వతి వెన్నెలలో ఒకళ్ళ నొకళ్ళు యిరుక్కొని తడిసి పోవాలని. మంచు కురిసే వేళలో మెత్తని పూలపొదల క్రింద తనూ, సరస్వతి వెచ్చదనాన్ని ఇచ్చి పుచ్చుకోవాలనికలలు గనేవాడు.

కాని, సరస్వతికీ తనకూ కొన్ని మెట్లు అడ్డుగా వున్నాయని తర్వాత తెలిసింది. తనే సరస్వతికి దూరంగా వుండాలని ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నం జరుగుతూ వుండగానే ఓ రోజు సరస్వతి తనగదికి వచ్చి అంది: "మనిద్దరం పెళ్ళి చేసుకోటానికి ఎవ్వరూ అంగీకరించరు. కావలసినంత డబ్బు తీసి వుంచాను. ఎక్కడికైనా వెళ్ళిపోదాం."

తనకు చాలా బాధ కలిగింది. సరస్వతిని లేపుకు పోటానికిగాని, ఆమె డబ్బుని, ఆమెను మోసగించుదామనికాని తనకులేదు.

సరస్వతి కోరికను తిరస్కరించాడు తను. ఆ రాత్రి సరస్వతి ఎంతగానో ఏడ్చింది. తను దగ్గర కూర్చుని ఆమెను ఓదార్చటం కూడ చేతకాలేదు.

మరుసటి సంవత్సరం అప్పట్లో నలుగురు తో స్తోమిత కదలని లొక్కు కాయన్న ఓ పిల్ల ప్లీడరు గారు సరస్వతి మెళ్ళో తాళికట్టాడు.

తరువాత తనూ జానకిని చేసుకున్నాడు. ఆమె యిద్దర్ని కని. రెండో సంతానాన్ని పురిటిలోనే వదిలి శాశ్వతంగా వెళ్ళిపోయింది.

ఇటువంటి ఓటమికి అలవాటుపడిన తను యిక జీవితంలో ఏ విధమైన గెలుపు రాదనే నిశ్చయానికి వచ్చేశాడు. తర్వాత ఏమి జరిగినా తనకేమీ పట్టేదికాదు. పిల్లల్ని గురించికూడా తనేమీ పట్టించుకోలేదు. ప్రకాశం ఎలా పత్రికాఫీసులో ఉద్యోగం సంపాదించాడో, వాడు ఎలా కేరళలోనే స్థిరపడిపోయాడో తనకు తెలియనట్లుగానేవుంది. వసంత విషయంలోనూ అంతే. "స్టెనో"గా ఉద్యోగం సంపాదించినదన్నపుడు తన కూతురు ఉద్యోగం చేస్తుందా అని ఆశ్చర్యపోనూలేదు. కాని రిటైరయిన తరువాత వసంత ఉద్యోగం వలననే తను బ్రతుకుతున్నానని తెలుసుకొనేసరికి ఆశ్చర్యపోయేవాడు.

"నాన్నా! కాఫీ తీసుకో చల్లారిపోతోంది." వసంత కాఫీగ్లాసుతో నిలబడేసరికి ఆయన ఆలోచనలనుంచి తేరుకొని కాఫీ తీసుకొని చప్పరించసాగాడు.

వసంతకు యిరవైమూడేళ్ళు. చక్కగా అందంగా తీగలావుంటుంది. రెండుజడలు వేస్తుంది. స్లీవ్‌లెస్ బ్లౌజులు తొడుగుతుంది. ఖరీదైన చీరలు కడుతుంది. జీవితాన్ని చాల ఫ్రీగా, హాయిగా తీసుకుంటుంది.

అదే నచ్చదు విశ్వనాథంగారికి. అలా ఫ్రీగా వుంటూ ఎక్కడో కాలుజారి పడుతుందేమోనని విశ్వనాథంగారి భయం. కూతురువేసే వేషం. చదివే నవలలు. చేసే ఉద్యోగం ఆయనకు అసం తృప్తి కల్గించినా పైకి ఏమీ అనేవాడుకాదు. కూతురు బాధపడితే ఆయన ఏడ్చేస్తాడు.

గ్లాసు తీసుకు వెళ్ళటానికి మరల వంటగదిలో నుంచి వెనక్కివచ్చి "నాన్నా! సాయంత్రం లీలా వాళ్లు సినిమాకి వెళ్తున్నారు. నన్నుకూడరమ్మంది"

"లీల ఎవరూ?" విశ్వనాథంగారు అడిగాడు:

"మా ఆఫీసులో స్టెనో. చాలామంచిది. భలేగా మాట్లాడుతుంది."

తరువాత విశ్వనాథంగారు నవ్వి వూరుకున్నాడు.

సాయంత్రం భలేగా మాట్లాడే లీల వచ్చింది వసంతకోసం. ఆమెను పరిశీలనగా చూశాడు విశ్వనాథంగారు. మారుతున్న నాగరికతకు లీల ఒక ఉదాహరణ. పలచగావున్న దుస్తులతో సగం శరీరాన్నే కప్పుకోటానికి ఆమె ఎందుకు ప్రయత్నించిందో అర్థంకాలేదు.

ఆయన బయట వరండాలో వాలుకుర్చీ వేసుకుని కూర్చున్నాడు. లోపల వసంత, లీల కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆ కబుర్లలో వేడి వాడి వున్నాయి. పొంగివచ్చే పొలపయస్సులో అనుభవం, బాధ్యతలేని వాళ్ళమాటలు అక్కడ డక్కడ విని జాలిపొందారు విశ్వనాథంగారు.

కొంచెంసేపటికి లీలతోపాటు బయటకువచ్చిన వసంతనుచూసి బాధపడ్డాడు. లీలలానే అలంకరించుకుంది వసంతకూడ. సినిమాకు మానివేయమని, ఆ వేషం తీసివేయమని అరవాలనుకున్నాడు. కాని, ఏమీ అనలేకపోయాడు.

"అన్నంపెట్టుకు తినేయ్ నాన్నా! నేను పదింటికి వస్తాను." అని బయటకు వెళ్ళిపోయింది వసంత.

తను వసంతని ఏమీ అనలేకపోయాడు. ఎందుకని? ఎందుకు ఈ లీల, వసంతలాంటి వాళ్ళంతా ఒళ్ళను ప్రదర్శించటానికి ప్రయత్నిస్తారు? ఈ అలంకరణ. ఈ సినిమాలు, ఈ నాగరికతతో అతికిపోటం వీళ్ళకు తృప్తిగల్గుతుందా! లేక యితరులకు అసూయ కలిగేట్టుగాచేసి తృప్తి పడతారా?

తను ఒట్టి పిరికివాడు. మాసిపోయిన కాలానికి తుప్పపట్టి, అతుకులు వేసిన తామ్రశాసనంలాంటి వాడు. ఎవరినీ ఏమీ అనలేడు. అనగలిగితే ప్రకాశం తనను వదలి ఎక్కడికో ఉద్యోగానికి పోయేవాడు కాదు. నాలుగేళ్ళనుంచి ఉద్యోగం చేస్తూ యింతవరకు తనకు పైసకూడ సహాయం చెయ్యలేదు. తను అడగనూలేదు. కాని వాడు బాధ్యత విస్మరించటానికి కారణం తనేనా? తనే కావచ్చు. వీళ్ళందరినీ తను అదుపులో వుంచలేక పోయాడు. ఈ పక్షులన్నిటికీ రెక్కలు అతికించి గాలిలోకి వదిలాడు. అవి ఎగిరిపోటంలో అసహజత్వం ఏముంది?

కాని, కాని. తనకు తృప్తిలేదు...

ఒక ఇల్లాలు పొరుగింటావిడతో అన్నది "యీ పొరుగు మంచిది కాదమ్మా, మేము ఇల్లు మార్చివేస్తున్నాం" అని

ఆవిడ అన్నదిగదా! "ఛీఛీ వెధవ పొరుగు. మేమూవెళ్ళిపోవాలనే అనుకున్నాం"

మొదటావిడ: "మీరూ యిల్లుమారుస్తున్నారా?" అన్నది ఆశ్చర్యంగా.

రెండో ఆవిడ: "యింకెందుకూ? మీరు మారుతున్నారుగా చాలు" అన్నది.

* * *

"తృప్తి ఎందుకని లేదంటావు?" అడిగాడు శాస్త్రి గుర్రాన్ని జరుపుతూ.

విశ్వనాథంగారు తల ఆడించి అన్నాడు: "ఒరేయ్! నీకు ఓడటం గాని, అందులో బాధగాని తెలియదు."

"నీకు ఓడి ఏడ్వటం తప్ప యింకేమీ తెలియదు." విశ్వనాథంగారు తలవంచి గుర్రాన్ని చూస్తున్నాడు.

మళ్ళా శాస్త్రిగారే అన్నాడు. "మనల్ని గురించి ఒకటి తెలుసుకోవాలిరా. మనం అన్నీ అయిపోయిన వాళ్ళం. జరిగిపోయిన కాలాన్ని. జరుగుతున్న కాలాన్ని లెక్కించుతూ చూసే వాళ్ళం. యిప్పటి వాళ్ళతో మనం పోటీ పడలేము. అసలు పోటీ ఊహించనుకూడా లేము. అయితే వాళ్ళను చూసి అసూయతో బాధపడ్తాము. అదే మనం వాళ్ళని ద్వేషించేట్లుగా చేస్తుంది. వాళ్ళ అలవాట్లను వాళ్ళ నాగరికతను ఏవగించుకొనేట్లుగా చేస్తుంది.

విశ్వనాథంగారికి శాస్త్రిగారుచెప్పింది నచ్చలేదు. తనలో అటువంటి అసూయ, ద్వేషం లేవు.

"నా బాధల్లా వసంత గురించేరా" చివరికి అన్నాడు విశ్వనాథంగారు.

"వసంత గురించి కాదు, వసంత పెళ్ళిగురించి - దాన్ని గురించి నువ్వేమీ బెంగపడ నక్కర్లేదు. అందమైన ఆడపిల్ల, తెలివిగలది. ఈ రోజుల్లో మరో అందమైన వాడిని అమాంతంగా ప్రేమించి పెళ్ళిచేసుకొంటుంది."

'అది అలాచేస్తే తనకు ఈ మాత్రపు శాంతి కూడ వుండదు. తను బ్రతకలేడు' అనుకున్నాడు విశ్వనాథంగారు.

"పోనీ ఒకపని చేయరా! మా రంగడికిచ్చి చేసేయ్ పైసా కట్నం అడగను." శాస్త్రిగారు అన్నాడు విశ్వనాథంగారు ఆలోచించటం చూసి.

"నే నాపని చేయలేనురా." తక్కున అన్నాడు విశ్వనాథంగారు.

ఆ రంగడి గురించే వాళ్ళిద్దరి మధ్య పదేళ్ళ నుంచి నలుగుతోంది. వసంత చిన్నపిల్లగా వున్నప్పుడే శాస్త్రిగారు హాస్యంగా అనేవాడు. తీరా ఎదిగిన తర్వాత నిజంగానే అంటున్నాడు. అయితే విశ్వనాథంగారికి రంగడనబడే రంగారావు మీద బోలెడు అభిప్రాయాలున్నాయి. చూస్తూ చూస్తూ చిన్నప్పటినుంచి పువ్వులా పెరిగిన పిల్లని బాధ్యత-ఆదరంలేని గౌరవంలేని ఓ వెధవకిచ్చి చేయటం ఆయనకు యిష్టంలేదు.

రంగారావు స్కూటరుమీద తప్ప క్రింద కాలు పెట్టడు. డిటెక్టివ్‌లు, శృంగారాలు తప్ప మరేమీ చదవడు. సిగరెట్లు, అపుడపుడు బ్రాందీ లాంటివి తప్ప మరేమీ త్రాగడు. పెరిట్టమీద వుండి కూల్స్‌లో నుంచి అందమైన ఆడపిల్లల్ని అపరేషను చేస్తూ వుంటాడు.

శాస్త్రిగారి కోరిక కాదనటం ఎందుకని రంగారావుని చాలాసార్లు చదివాడు విశ్వనాథంగారు. అంత శరీరంలోను మానవత్వము, నేల మీద నడవాలనే అలవాటు కనబడలేదు. రంగారావంటే ఆయనకు ఒక రకమైన అసహ్యతకూడ కలిగింది.

అయితే శాస్త్రిగారు విశ్వనాథంగారి మీద కట్నం లేకుండా దయ ఎందుకు చూపుతున్నాడో తెలుసు. పెళ్ళి చేస్తే తన కొడుకు వంకరరోడ్డు వదలి సరియైన రోడ్డుకు వస్తాడేమోనని, వసంతలాంటి ఆడపిల్ల రంగారావు లాంటి-వాళ్ళమెళ్ళో పూలగొలుసు వేయగలదని ఆయన అభిప్రాయం.

విశ్వనాథంగారు తన కూతుర్ని 'ఎర'గా వుపయోగించ దలచుకోలేదు.

మరోసారి విశ్వనాథంగారిని ఓడించి శాస్త్రిగారు వెళ్ళిపోయాడు.

ఓ రోజు లైటుముందు కూర్చుని వసంత ఏమిటో చదువుకొంటోంది. మధ్య మధ్యలో చిరు

నవ్వు నవ్వుకొంటోంది. చెమట బిందువులు ముఖాన వ్రేలాడేటప్పుడు ముంగురులను అందంగా పైకి తోసుకొంటోంది. కళ్ళు మిలమిల లాడుతున్నాయి. ఆ కాగితం ఆమె ఏ పదిసార్లో చదువుకొని వుంటుంది.

దూరంగా పడక కుర్చీలోవాలి చూస్తున్న విశ్వనాథంగారికి యిదేమీ అర్థంకాలేదు. అది ఒట్టి కాగితం. ఆఫీసుదయితే యిన్నిసార్లు చదవాల్సిన అవసరం వుండదు.

"ఏమిటమ్మా చదువుకున్నావు?"

వసంత ఒక్కసారి ఉలిక్కిపడి ఆ కాగితాన్ని ప్రక్కనున్న పుస్తకంలోకి తోసివేసి "ఆఫీసు కాగితం నాన్నా, మాటలు అర్థం కావటంలేదు" అంది.

"పడుకో, ప్రొద్దుపోయింది రేపుచూడొచ్చులే," అని అయన కళ్ళు మూసుకున్నారు.

మరునాడు వసంత ఆఫీసుకు వెళ్ళిపోయిన తరువాత ఆమె పుస్తకాలన్నీ వెతికి అందులో నుంచి ఓ కవరుతీసి చదివాడు. అది చదువుతున్నంతసేపూ చెమటలు పట్టసాగాయి. మెదడు దిమ్మె తిరిగినట్లుగావుంది. అందులో యిలా వుంది:

"డియర్ వసంతా!

మొన్ననేకదూ మనం పార్కులో మాట్లాడుకుంది. చాలారోజులయినట్లుగావుంది. చాలాబెంగగా కూడ వుంది.

నిన్న సాయంత్రం ఐదింటినుంచి బస్సుస్టాపులో కావలా కాశాను. అప్పటికే వెళ్ళిపోయి వుంటావు. దేవిగారి దర్శనం కాలేదు.

ఒక్కసారి కనబడవూ! నీతో బోలెడు తియ్యటి కబుర్లు చెప్పాలనివుంది.

అన్నట్టు మీ ముసలికుర్చీ ఏమంటోంది. మొన్న సినిమాకని థలేగా బురిడీయిచ్చి లీలతోపాటు వచ్చేవావు. లీల తన బాయ్‌ఫ్రెండ్‌తో సినిమాకుపోయి నిన్ను నా దగ్గర వదలటం మీ ముసలి కుర్చీకి తెలుసా?

రేపు మధ్యాహ్నం ఆఫీసుకు సెలవుపడేయ్. మ్యాట్నీకిపోదాం. పరవాలేదులే. మీనాన్న ఆఫీసులోనే వున్నావనుకుంటాడు. మరి వస్తావు కదూ!"

'నీ ప్రాణం.'

వచ్చి పడుకున్నాడు. తను ఓ పక్షి, ముసలి పక్షి. అక్కడక్కడ ఆకులు, పుల్లలు ఏరుకొచ్చి గూడుకట్టాడు, పిల్లలకోసం. ఆ పిల్లలు చాలాకాలం గూట్లోనేవున్నాయి. కాని తరువాత ఎగిరిపోతున్నాయి రెక్కలతో.

అంతే! వసంతకూడ అంతే. రమ్యమైన హర్మ్యాలను ఆకాశంలోచూసి ఎగిరిపోవాలనుకొనే పక్షిఅది. ఎగిరిపోతాయికూడ. కాని తన బ్రతుకు? తన వంశం? తను నియమించిన నియమాల గూడు? ఏమీ పనికిరావి, చీకిపోయిన పుల్లలన్నమాట!

ఆయన చాలాసేపు ఏడ్చాడు.

తను సరస్వతిని ప్రేమించాడు. జానకిని ఆరాధించాడు. పువ్వుల్ని ప్రేమించినట్లుగా ప్రేమించాడు. తనలాగానే ఈ ప్రాణం వసంతను ప్రేమించగలదా? లేదు. ఈ తృప్తి. సుఖం. ప్రేమ. ఉద్రేకం ఉన్నంత కాలమే!!

ఇంతకీ, ప్రాణం ఎవరు?

రాత్రి తొమ్మిది దాటిం తర్వాత వచ్చిన వసంత తను చూసి కళ్ళల్లో నీళ్ళు నింపుకున్నాడు. తనకన్నీళ్ళను బయటకు కనబడకుండా ఒక ప్రక్కకు తిరిగి పడుకున్నాడు.

వసంత బట్టలు మార్చుకొని వంట యింటిలోకి వెళ్ళి, తిరిగి వచ్చి క్షణకాలం తండ్రివంక చూసి అంది "నాన్నా! ప్రొద్దుట నుంచి భోంచేయలేదా? అన్నం అలాగే వుంది."

"లేదమ్మా ఒంట్లో బాగాలేదు." అని, కూతురు కళ్ళల్లోకి చూసి "అక్కడ కూర్చో. నీతో కొన్ని విషయాలు చెప్పాలి" అన్నాడు.

ఎదురుగా కూర్చుని తండ్రికి అవకాశం యివ్వకుండానే అంది. "ఆఫీసునుంచి సినిమాకి వెళ్ళాను నాన్నా. లీల బలవంతం చేస్తే. దానికి సినిమాల పిచ్చి. నేను తోడులేనిదే కదలదు."

ఆ మాటలు విని తన కూతురు ఎంత దిగజారిపోయిందో తెలుసుకున్నాడు విశ్వనాథంగారు. లోపల ఉద్రేకం కట్టలు తెచ్చుకొంటోంది. ఆత్మీకంగా మోసం చేసుకొనే కూతురి స్థితికి కోపం అవధులు దాటుతోంది. కాని, యింత కోపం ప్రదర్శించటానికి తను ఎవరు?

కూతురికి వయస్సులో పెళ్ళిచేయని ఓ ముసలి ఈద పక్షి.

కొంచెంసేపటికి గాద్గికంగా అన్నాడు "చూడు అమ్మా! నేను చిన్నప్పటినుంచి నియమాల మధ్య పెరిగిన వాణ్ణి. జీవితాన్ని. బొన్నత్యాన్ని చేసేది. నా ఉద్దేశంలో నియమాలే ఉద్రేకంలో వయస్సులో అవన్నీ పనికిరానివిగానే కనబడతాయి. అవిలేవను కోటం ఒట్టి పిచ్చి. అమాయకత్వం.

మనం సంఘంమధ్య బ్రతుకుతున్నాము. మనకు ఈ మనుషులు కావాలి. వాళ్ళ సానుభూతి కావాలి. మన వంశాన్ని గురించి నీకు అంతగా తెలియదు. దాని మర్యాద ఏనాడు మంట కలిసినా మనమంతా బ్రతకటం వ్యర్థం అమ్మా."

తరువాత ఆయన కళ్ళు మూసుకొని అలాగే వుండి పోయాడు. తనముందు నుంచి వసంత ఎప్పుడు వెళ్ళిపోయిందో తెలియదు.

మరునాడు కొడుకు ప్రకాశానికి ఉత్తరం వ్రాశాడు విశ్వనాథంగారు. వసంతకు పెళ్ళివయస్సు వచ్చిందని, దానికి పెళ్ళి చేయాలని అందుకోసం డబ్బు కావాలనీన్నూ. అది లేకపోతే పెళ్ళి జరగదనీ, పెళ్ళి జరగకపోతే వంశ మర్యాద నిలవదని వ్రాశాడు.

వారంరోజులు పోయిన తర్వాత ప్రకాశం ప్రత్యుత్తరం వ్రాశాడు. తను మూడు సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్నా పైన కూడ మిగల్చలేక పోయాడని, అందుకు కారణం రోజు రోజుకీ పెరుగుతున్న ధరలేనని. ఒక్కొక్కసారి ఖాళీ జేబులతో బాధపడూ వుంటానని వ్రాశాడు. చివరలో తను పై పరీక్షంకు చదవాలని ప్రయత్నం చేస్తున్నానని వ్రాశాడు.

ఆ ఉత్తరం చూసి విశ్వనాథంగారు బాధపడలేదు. వాడికి రెక్కలు వచ్చాయి. ఎగిరిపోయాడు. పైకి ఎదుగుతున్నాడు. అంటే రెక్కల్ని యింకా పొడుగు చేస్తున్నాడన్నమాట. అని అనుకున్నాడు.

ఓ నెలరోజులు ఇట్టే గడిచిపోయిన తర్వాత ఓ రోజు సాయంత్రం బజార్లో తల వంచుకొని నడుస్తూ వెళ్తున్నాడు విశ్వనాథంగారు. కొంచెం దూరం పోయాక శాస్త్రిగారు వచ్చి భుజం తట్టి అన్నారు "ఒరేయ్! నువ్వు ఈ రోడ్డుమీద నడుస్తున్నావా! లేక ఉద్యోగంలో చేరి ఏ పరస్త్రీతోనైనా నడుస్తున్నావా?"

అర్థం కానట్లు ముఖంపెట్టాడు విశ్వనాథంగారు.

"మైలు దూరంనుంచి వెయ్యినూటపదహార్లు కేకలు వేశాను. నువ్వు వినిపించుకోలేదు. ఇంతకీ ఎక్కడికి ప్రయాణం?"

"అలా కాలక్షేపానికి బయలుదేరాను."

"అయితే పద. నేనూ వస్తున్నాను."

ఇద్దరూ ఓ పార్కులోచేరి సిమెంటు బెంచీ దులుపుకుని కూర్చున్నారు. తరువాత శాస్త్రిగారు అన్నారు. "నీకు ఓ విషయం చెబుదామనుకుంటున్నానురా, తీరిదావటంలేదు."

"ఏమిటది?"

"అదే. మీ వసంత వయస్సులోవుంది - మా రంగడూ వయస్సులోనే వున్నాడు."

ఇది మొదటిగొడవే అనుకున్నాడు విశ్వనాథంగారు. వసంత విషయంలో తనలాంటి అమాయకుడే వీడున్నూ. అది ఆకాశంలో రంగులమేడ వంక చూస్తోందని వీడికేంతెలుసు? తెలిస్తే మా రంగడు, మా రంగడు అని అరుస్తాడా?

"వాళ్ళిద్దరూ కలసి మనల్ని బుట్టలో పెట్టార్రా" అలోచనల కుప్ప మీద బాంబు పేలినట్లయింది. పిచ్చిగా చూశాడు.

"అవున్రా! వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. రోజుకొక లెటరు యిటునుంచి అటు, అటునుంచి ఇటు బట్వాడా చేసుకొంటున్నారు. ఒకళ్ళనొకళ్ళు ప్రాణాలు అర్పించుకొంటున్నారు. రోజూ సినిమాలు, పార్కులు, ధ్యూయట్లు. ఒకటేమిటి - చూడముచ్చటగా వున్నారు."

అయితే, ఈ 'ప్రాణం' రంగడన్నమాట.

"అందుకని పందిరి నేను వేయించుతాను. కన్యాదానం నువ్వు చేయించు." శాస్త్రిగారు పూర్తి చేశారు.

"శాస్త్రి! వీళ్ళిద్దరి వ్యవహారం నీకు ఎన్ని రోజులనుంచి తెలుసు?" అరుమున్నట్టుగా మాట్లాడాడు విశ్వనాథంగారు.

"రెండు నెలలనుంచి తెలుసు!"

"మరి నాతో చెప్పలేదేం?"

"ఏదీ వాళ్ళ ప్రేమ యింకా ముదరలేదు కదా అని ... ఎందుకు అలా అరుస్తావు? వయస్సులోవున్నవాళ్ళు ప్రేమించుకోపోతే, పచ్చిపులును చేసుకుంటారా?"

వీడే వాళ్ళకా అవకాశం యిచ్చాడు. వీడు స్వార్థపరుడు. మరొక జీవితాన్ని బలి తీసుకొనే కిరాతకుడు.


"ఇంతకీ వాళ్ళు ఎక్కడ దొరుకుతారు?" కసిగా

# మహాకవి భారతి

నీరు పోసి పెంచాం ! పర్వేళా ఈ పైరును
కన్నీటితో కాచాము...
ఎప్పుడు తీరును ఈ స్వాతంత్ర్య దాహం ?
ఎప్పుడు నశించు మా బానిస మోహం ?
ఎప్పుడు మా తల్లి చేతి సంకెలలూడిపోవు
ఎప్పుడు యిక్కట్టులన్నీ తీరిపోవు
వేయి జాతులుండి ఇక్కడ-కాని
పరాయి వాడు చేరడమేమి న్యాయం ?
మానవుల్లో వేయి జాతులు-అన్న
వంచన వార్తలను ఒప్పుకోలేము:
పళ్ళనొసగే మామిడి చెట్టు ఒక్కటే-అందులో
కాయలు పండె పళ్ళు వుంటాయ్
పూతలు రాలడముంది-పిందెను
పురుగులు కొట్టి చెడటం వుంది
నాలుకకు యింపైంది తింటారు-అందులో
నలభై వేల జాతులని చెబుతారు
ఒకటే మానవ జాతి —
పేదయని దాసుడని
ఎవరు లేరు జాతిలో
సిరులైన మనుజులన్నది
ఇండియాలో లేరులే...
జాతులు లేవే పాపా ! - కులము
హెచ్చు తగ్గుల చెప్పడం పాపం...

ఇలా దేశ ఐక్యతను ప్రజా సమూహాలను ఆకట్టుకొనేలా రచనలు చేసి దేశభక్తి, ప్రేమతత్వం, భాషా సహనం, పరమత సహనం, స్వాతంత్ర్యాను రక్తి ప్రదర్శిస్తూ ఎన్నో కవితలు చక్కని గేయ రచనలు ఎన్నో చేసి తమిళ జాతీయ మహాకవిగా పరిగణింపబడి ఆధునిక తమిళ వాఙ్మయానికి అమూల్య కానుకలిచ్చి తమిళ ప్రజా హృదయాన్ని ఆకట్టుకొని కవితకొక్క భారతి అన్న పేరు తెచ్చు కొన్నవారే సుబ్రహ్మణ్యభారతి.

1882 డిసెంబర్ 11 న చినస్వామి అయ్యర్



మహాకవి సుబ్రహ్మణ్య భారతి

లక్ష్మీఅమాళ్ అను దంపతులకు తిరునల్వేలిజిల్లా ఎట్టయాపురం గ్రామంలో జన్మించాడు భారతి.

తన 11 వ ఏటనే ఎట్టయాపురం-సంస్థాన కవులచే పరీక్షింపబడి "భారతి" (కలామతల్లి) అనే బిరుదు పొంది 1894-97 లో తిరునల్వేలి హిందూ కళాశాలలో చదువుతూ అచ్చట పండితులతో చర్చలు జరిపేవాడు. 1897 లో తండ్రిని పోగొట్టుకొని కాశీలోని తన మేనత్తవద్ద వుంటూ అలహాబాద్ యూనివర్సిటీలో ప్రవేశపరీక్ష ప్యాసై కాశీ హిందూకళాశాలలో హిందీ, సంస్కృతం అధ్యయనించ సాగాడు.

స్వగ్రామంవచ్చి రాజాకు నేస్తమై మధురలోని "వివేకభాను"లో "తనిమైయిరక్కం" రచన ప్రచురించాడు. 1904 నవంబరులో మద్రాసుకువచ్చి "స్వదేశమిత్రన్" తమిళ దినపత్రికలో సహాయ సంపాదకునిగా పనిచేస్తున్న జి. సుబ్రహ్మణ్య అయ్యర్‌తో పరిచయ మేర్పడి అతనివద్ద పనిచేస్తూ "చక్రవర్తిని" అనే మాసపత్రికకు సంపాదకుడయ్యాడు.

తను అతివాదపక్ష నాయకుడైన తిలక్ తనకు గురువైనప్పటికి, 1905 లో బెంగాల్ విభజన సమయంలో కాశీ కాంగ్రెసుకువెళ్ళి తిరిగివచ్చేప్పుడు వివేకానందుని శిష్యురాలైన నివేదితాదేవి తో పరిచయ మేర్పడి, ఆమెను తన జ్ఞాన గురువుగా స్వీకరించాడు.

1906 లో స్వదేశీ ఓడలతో వ్యాపారం జరిపి "కప్పలోట్టియ తమియన్" అన్న బిరుదాంకితుడగు వ. ఉ. చిదంబర పిళ్ళైతో స్నేహం. బిపిన్‌చంద్ర పాల్ మద్రాసు వచ్చినప్పుడు "బాల భారత్" అనే ఆంగ్ల వారపత్రికను స్థాపించాడు. 1908 లో అతివాదుల కోసైన మదరాసులో "స్వరాజ్య దినం" కొనియాడి అరెస్టు కాబడ్డాడు. అదే సం॥ "స్వదేశ గీతంగళ్" అనే మొదటి కవితా సంకలనం ప్రచురించబడింది. 1909 లో "జన్మభూమి" అనే సంకలనం ప్రచురితమైంది. 1910 లో "విజయ" దినపత్రిక, "సూర్యోదయం" వారపత్రిక, "బాల భారత్" ఆంగ్ల వారపత్రిక, "కర్మయోగి" మాసపత్రిక అన్నీ మూసివేయబడ్డంతో "చిత్రావళి" అనే ఆంగ్ల తమిళ కార్టూన్ పత్రిక స్థాపనకూడా జరగకుండా పోయింది.

1912లో భగవద్గీత అనువాదం చేశాడు. కన్నన్ పాట్టు, కుయిల్‌పాట్టు, పాంచాలి శపథం అనే కావ్యం జ్ఞానరథం అనే వచన కావ్యం వ్రాసి పిల్లలకు "స్వతంత్ర కథలు" అనే కథల పుస్తకం వ్రాశాడు. 1919 లో స్వదేశ గీతంగళ్‌ను "నాట్టు ప్పాట్టు" అనే పేరు మార్పుతో నెల్లయ్యప్ప ప్రచురించాడు.

పుదుచ్చేరిలో తలదాచుకొని వుండి ఆరోగ్యం సరిలేక నవంబర్ 20 న వస్తుండగా కడలూర్‌వద్ద అరెస్టై 34 రోజులు రిమాండ్‌లోవుండి తరకు విడుదలైనాడు. భార్య స్వగ్రామమైన కడయంలో స్థిరమై రవీంద్రనాథ్ టాగూర్‌తో బాటు నోబెల్ బహుమతి పోటీకి ప్రయత్నించి విఫలుడైనాడు.

1919 లో మద్రాసుకువచ్చి రాజాజి యింటిలో గాంధీని కలుసుకొన్నారు. 1920 లో మళ్ళా స్వదేశ మిత్రన్ దినపత్రికలో సహాయ సంపాదకునిగా చేరాడు.

1921 లో తిరువళ్ళిక్కేని ఆలయ ఏనుగు ఎత్తి క్రింద పడేయడంతో ఆనాటినుంచి జబ్బుపాలై సెప్టెంబరు 12 వ తారీఖు రాత్రి 1-30 గం॥ కు ప్రాణాలు వదిలాడు. ఆనాటికి అతని వయస్సు 39 కూడ పూర్తికాలేదు.

అంత చిన్న వయస్సులోనే పోయినప్పటికి తమిళభాషా సారస్వతాలు ఉన్నంతకాలం ఆయన చిరంజీవి.

—మం జు.

అన్నారు విశ్వనాథంగారు.

"ఇపుడే స్కూటరుమీద మీ యింటికేసివెళ్ళటం చూశాను."

శాస్త్రిగారు పిలుస్తున్నా వినిపించుకోకుండా పరుగెత్తాడు విశ్వనాథంగారు. వెనక శాస్త్రిగారు నవ్వుతున్నట్లు ఆయనకు తెలియదు.

ఈ పాటికి తన కూతురి జీవితం సగం కాలిపోయి వుంటుంది. మిగిలిన సగాన్ని కాల్చటానికి వాడు ప్రయత్నించుతూ వుంటాడు.

అడుగులు వేగంగా పడుతున్నాయి. తన కూతురి జీవితాన్ని నాశనం చేస్తున్న వాడిని చంపేయాలి. హత్య చేయాలి. తరువాత తను జైలుకు వెళ్తాను. అక్కడ ఎంతో హాయిగా వుంటుంది.

భవన తలుపులు తెరుచుకొని లోపలకు వెళ్ళాడు. అక్కడ వసంత లేదు. రంగడు లేడు. వసంత బట్టలు లేవు. సూట్‌కేస్ లేదు. బయట రంగారావు స్కూటర్ లేదు.

ఇల్లంతా కలయతిరిగి వచ్చి పడకకుర్చీలో వాలి పొంతబడిన కాగితంమీద వ్రాయసాగాడు.

"ఒరేయ్ !

నువ్వు వెధవ్వి. అంతకన్నా నిన్ను ఎక్కువ గౌరవించుతా ననుకొంటున్నావా? నువ్వు ఇంత వరకు జీవితంలో ఏదీ పొందలేదు. ఈ వయసులో తృప్తి. సుఖంకూడ పొందలేవు.

నువ్వు కట్టిన పాతగూటిలో నీ పిల్లలు ఎంతో కాలం వుంటారనుకొనే పిచ్చివాడివి. రెక్కలు వచ్చిన తర్వాత ఎగిరిపోతాయని తెలుసుకోలేని అమాయకుడివి.

నిన్ను ఎవరూ మోసం చేయలేదు. నువ్వే మోసగించుకున్నావు అంతే ఖచ్చితంగా అంతే.."

క్రింద సంతకంజేసి కాగితాన్ని మడచిపెట్టి కవరులో వుంచి కవరుపైన తన అడ్రసు వ్రాసుకున్నాడు.

★